
"డాక్టర్ రమా మేడమ్, కూర్చోండి, కూర్చోండి" అని ఛైర్మన్ గారు పేషెంట్ స్టూల్ మీద కూర్చున్నారు. నేను రాస్తూ రాస్తూ వున్న చీటిని ఆపేసి ఆయనవైపు శ్రద్ధగా చూశాను. "ఇవ్వాళ రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కి మీరు నిడదవోలు వెళ్ళాలి. పదకొండు గంటలకల్లా మీకు లంచ్ పంపిస్తాను. టిక్కెట్ కూడా. సారీ, ఏసీ చేర్‌కార్ టిక్కెట్ దొరకలేదు. ఇప్పుడే పోలయ్య రైల్వేస్టేషన్ నుండి ఫోన్ చేసి చెప్పాడు".

# సీతాయణం

అమరావతి

"మా హాస్పిటల్‌కి బ్రాంచీలు లేవు. నాది, డాక్టర్ శేఖర్ గారిది, ఆర్.ఎం.ఓ. పోస్టులు. స్పెషలిస్టులందరూ ఎవరి వేళలప్పుడు వారు వాళ్ళవాళ్ళ ఛాంబర్స్‌లో కూర్చుని డబ్బు ఇచ్చేరకం పేషంట్లను చూస్తారు. ఎక్కడైనా పరాయి ఊర్లో ఏదైనా కన్సల్టింగ్ వుంటే నేను కాని, డాక్టర్ శేఖర్ గాని వెళ్ళి నిర్మొహమాటంగా ఫీజులు తీసుకుని వైద్యం చేస్తాం. మాకు ఆర్.ఎం.ఓ. జీతం, వసతి, భోజనం కాక అలాంటి ఔట్‌స్టేషన్ ట్రీట్‌మెంట్లలో 50-50. ఉద్యోగం సాధారణంగా రొడ్డకొట్టుగా వుంటుంది. కాని మధ్యమధ్య ఇలాంటి ప్రయాణాలు తగిలి కొంచెం ఊరట కలిగిస్తాయి. ఈ ప్రయాణాల లోనే మేము పేషెంట్ల



కానివారిని పలకరించగలుగుతాము.

* * *

రైలు అనకాపల్లి వంతెన దాటాక ఒక ముసలామె నా సీటు దగ్గరకొచ్చి – "అమ్మా, నేను ఇక్కడ కూర్చో వచ్చునా?" అని నేను కూర్చున్న సీటులోకి చూపించి అడిగింది.

"అంటే? నేను ఎక్కడ కూర్చోవాలి?" అన్న ప్రశ్న కళ్ళల్లోకి తెచ్చుకుని చూశాను. ఆవిడ అభయహస్తం లాంటిది చూపిస్తూ ఒక వేలితో నాలుగు అరల అవతలకి చూపించింది. "అక్కడ 35లో మీరు కూర్చో వచ్చు... మరేం లేదు, అక్కడ ఒకామె ఇద్దరు పిల్లలతో ఉంది. వాళ్ళు అదేపనిగా నామీద పడి 'అమ్మమ్మా, తాతగారు ఏరీ' అంటూ ఎన్నో ప్రశ్నలతో నన్ను వేపుకు తింటున్నారు".

నేను 35 ఎక్కడుందా అని వెతుక్కుంటూ ముందువేపుకి వెళ్ళాను. 35 ఖాళీగా వుంది. ఎదుటి సీట్లో ఆ అల్లరి పిల్లలు, వాళ్ళ అమ్మ వున్నారు. నేను ఎక్కడనుండో వచ్చి ఆ 35లో కూర్చున్న సంగతి తనకేమీ పట్టనట్లు ఆమె తన పిల్లల మీద శ్రద్ధలో నిమగ్నమై వుంది.

సీట్లో కూర్చున్నాను. ఇది కూడా కిటికీ ప్రక్క సీటే.

ఎటొచ్చీ చెట్లు ఇందాకటి సీట్లోలా గాక వెనక్కి వెళ్ళాక కనబడుతున్నాయి. ఎదుటి సీటు ఆవిడ పిల్లాడు తడిపేసిన లాగు విప్పి దానిని జాగ్రత్తగా ఒక ప్లాస్టిక్ కేరీ బేగ్‌లోకి చేర్చి పెద్ద బ్యాగులోంచి ఇంకొక పొడిలాగు తీసి తొడిగింది. ఖాళీగా వున్న రెండో పిల్లాడు ఆమె జడ వెనకాల తగిలించిన 'హేర్ క్లిప్‌ని ఎన్ని కష్టాలు పడి అయినా ఊడపీకాలని ఆ పనిలో నిమగ్నమై వున్నాడు. ఆమె ఈ పిల్లాడికి లాగు తొడుగుతూ, ఆ పిల్లాడికి తన జడ దొరకకుండా తప్పించుకోవడానికి వాడికన్నా బిజీగా వుంది.

వున్నట్టుండి నేను అదిరిపడ్డాను. ఆ అమ్మాయి 'సీత'! ఆరేళ్ళ కిందటి వరకు మా హాస్పిటల్‌లో ఎకౌంట్స్ క్లర్క్‌గా వుండేది.

* * *

ఆరోజుల్లో ఒకనాడు నేను రాత్రి భోజనం ముగించి చేతులు కడుక్కుంటుండగా ఛైర్మన్ గారు నా గది తలుపు తట్టారు. "మేడమ్ రమా, మీరు వెంటనే తుని వెళ్ళాలి. అక్కడ ఒక సిజేరియన్ కేసుంది. డాక్టర్ కరుణ అని మీకన్నా ముందు ఇక్కడ వుండేది. సాధారణంగా మన సహాయం అడగదు. ఈ కేసులో ఏదో కాంప్లికేషన్ వున్నట్టుంది. ఎంతో నిస్సహాయంగా వున్నాననీ, మిమ్మల్ని పంపమనీ అంది. మీరు నా కారులో వెళ్ళి అక్కడికి చేరగానే నా కారు వెనక్కి పంపించేయండి. ఇప్పుడు రాత్రి తొమ్మిది గంటలవుతోంది. ఎందుకైనా మంచిది. మీతోపాటు మన సీతని కూడా తీసుకుపొండి. సీత వాళ్ళ ఇంటి దగ్గర రెడీగా వుంది. ఆ అమ్మాయికి తునిలో ఎవరో బంధువులు వున్నారు. రాత్రి సర్జరీ టైములోనూ ఆ తరువాత మీకు సహాయంగా వుంటుంది. అవసరం అయితే పోస్టు ఆపరేటివ్ కేర్ కోసం మీరు ఒకటి రెండు రోజులు తునిలో వుండండి. వాళ్ళెవరో వి.ఐ.పి.లు. చాలా జాగ్రత్తగా అన్ని పనులు చేసుకోండి. సీత కూడా వుంటుంది. పనంతా అయ్యాక ఇద్దరూ కలిసి వెనక్కొచ్చేయండి".

సీతకి ఛైర్మన్ గారు ఎప్పుడు కబురుపెట్టారు? ఆమె అంత తొందరగా ప్రయాణానికి ఎలా సిద్ధపడింది? నాకేమీ తెలియలేదు. కాని కారు వాళ్ళ గుమ్మం దగ్గర ఆగేసరికల్లా సీత అక్కడ సిద్ధంగా వుంది. చెంగుమని కారులో దూకింది.

డాక్టర్ కరుణ నర్సింగ్ హోమ్ మూడో అంతస్తులో వున్న గెస్టరూమ్‌లో నిద్రకు చేరేసరికి రాత్రి రెండున్నర అయింది. సిజేరియన్ రెండవసారి చేయించుకున్న కేసు. రెండు యూనిట్లు బ్లడ్ అవసరం పడింది. ఆడపిల్ల. మూడున్నర కేజీలు వుంది. లేబర్ మొత్తం ఏభయి గంటలు. ఆప పుష్టిగా, పెద్దపెద్ద కళ్ళతో, ఒత్తయిన జుట్టుతో వుంది. డా. కరుణ భయపడ్డారు కాని ఏరకం కాంప్లికేషన్ లేదు. ఆ శాంతివల్లనో రాత్రి ప్రయాణపు బడలిక వల్లనో థియేటరులో ఏకాగ్రత కారణంగానో – గాఢమైన నిద్ర పట్టేసింది. మంచం పక్కన వున్న టెలిఫోన్ మోగేవరకూ మెలకువ రాలేదు. అప్రయత్నంగా వాచి చూసుకున్నాను. ఎనిమిదిన్నర.

అప్పుడు చూశాను, పక్క మంచం వైపు. అక్కడ సీత లేదు. బాత్‌రూం తలుపు ఈవైపే గడియ వేసుంది. మంచం దిగి డాబావైపు వచ్చాను. అక్కడ దూరంగా నిర్మించి వున్న 'షేడ్' కింద రెండు కుర్చీలు వేసుకుని సీత, ఇంకొక కుర్రవాడు – కూర్చుని వున్నారు. ఒక్క క్షణం ఆగాను. వాళ్ళు నావైపు చూడడం లేదు. మాట్లాడుకుంటున్నారు గాని, నాకు వినపడనంత నెమ్మదిగా. అలా వాళ్లని కొద్ది క్షణాల పాటు పరిశీలనగా చూశాను. మధ్యలో వాళ్ళు ఒకరి చెవిలో ఒకరు మాట్లాడుకుంటున్నారు. అబ్బాయి ఏదో మాట చెబుతూ సీత తొడమీద తట్టాడు. సీత అతని బుగ్గ చిదిమింది. చూసి చూసి ఇదేదో కొంత దూరం నడిచిన వ్యవహారమే అనిపించింది. వాళ్లను పిలిచి మందలించాలా, లేక ఏమీ చూడనట్లు ఊరుకోవాలా – తేల్చుకోలేకపోయాను. అసలు వాళ్ళని నేను గమనించినట్లు తెలిస్తే వాళ్ళ ప్రవర్తనలో హఠాత్తుగా ఏదైనా మార్పు రావచ్చేమో – అనిపించింది. ఎందుకైనా మంచిదని మళ్ళీ గదిలోకి వెళ్ళి మంచంమీద కూర్చుని 'సీతా...' అని గట్టిగా కేక వేశాను. 'ఎస్ మేడమ్' అని తానూ గట్టిగా కేకవేసి గది లోపలికి వచ్చింది. ఆ అబ్బాయి ద్వారం దాకా వచ్చి అక్కడ నిలబడ్డాడు. నేను ఒకసారి దీర్ఘంగా ఆవలించి రెండు చిటికలు వేసి 'ఏంటో, గొప్ప నిద్రపట్టేసింది?' అన్నాను.

సీత నా మంచం మీద నా పక్కన కూర్చుని నేను అక్కడే ఒకవేపు పడేసిన దుప్పటిని మడతపెట్టి పొందికగా పెట్టింది. ద్వారం దగ్గర నిలుచున్న అబ్బాయి "నమస్తే మేడమ్! నా పేరు రవి" అన్నాడు. నేను అతనికి నమస్తేకి జవాబులాగా ఒక జేయి పైకెత్తి 'కూర్చోండి' అన్నాను.

"రవి. మా మేనమామ గారి అబ్బాయండి. ఇక్కడ ఒక ప్రయివేటు కంపెనీలో 'వెల్డర్'గా పనిచేస్తున్నాడు. ఐ.టి.ఐ. పాస్ అయి ఇక్కడే ట్రెనింగ్ అయి జాబ్ చేస్తున్నాడు. మామయ్య అత్తా ఇక్కడే వున్నారు. మార్కండ్రాజుపేటలో ఇల్లుంది. మనం ఇక్కడికి కేసు పనిమీద వస్తున్నామని ఫోన్ చేసి చెప్పాను" అని వివరించింది సీత.

"మేనమామ కొడుకు అంటున్నావు. అంటే.. ఎదురు మేనరికం అవుతుంది; పెళ్ళి చేసుకునే ఉద్దేశం వుంటే..."

"అబ్బే... అదేం లేదు మేడం" అని సీత కొంచెం సిగ్గు, కొంచెం ఆశ, కలుపుకొని నావైపూ ఆ అబ్బాయి వైపూ చూపులు మార్చింది.

"అక్కడే వస్తుందండీ, నాకూ మా సీతకీ పేచీ. చదువు పూర్తవాలని కొన్నాళ్ళు, ఉద్యోగం వస్తే తప్ప పెళ్ళి వీలులేదని మరికొన్నాళ్ళూ మావాళ్ళు నన్ను ఆపేరు. ఇప్పుడు కూడా ఎదురు మేనరికమనీ నేను సీతకన్నా ఆరునెలలు చిన్నవాణ్ణనీ మావాళ్ళు సొడ్లు పెడుతున్నారు. ఇప్పుడంటే నాకు మా నాన్నగారు పనిచేస్తున్న కంపెనీలోనే జాబ్. కాని ఇంకో పెద్ద టౌన్‌లో ఇంకా పెద్ద ఉద్యోగం దొరుకుతుందనే నాకు నమ్మకం. నైట్ కాలేజీలో ఎల్లెమ్ఈ చేస్తాను. సీతకి కూడా చేతిలో ఎం.కాం. డిగ్రీ, రెండు మూడుచోట్ల ఎకంట్స్ సెక్షన్‌లో ఏదో కొంత అనుభవం వున్నాయి. నేను సెటిల్ అయ్యేచోట తనకి కూడా ఏదో ఓ జాబ్ దొరక్కపోదు. ఎలాగో ఎడ్జస్టయిపోతాం...

"ఎక్స్‌క్యూజ్‌మీ" అంటూ లోపలికొచ్చేశారు. డాక్టర్ కరుణ. మీకు టిఫిన్ ఇక్కడికి పంపించ



## ఫ్యాషన్ రాణి

అందంగా వుండాలి గాని ఏ డ్రెస్సు వేస్తే ఏముంది అంటోంది ఓ ఫ్యాషన్ బొమ్మ. స్లీవ్ లెస్ గౌనేసుకుని.. బ్రాను ఒయ్యారంగా చూపిస్తూనే ఎద సోకులను పదిలంగా దాచుకున్న ఈ పగడపు బొమ్మ బ్రెజిల్ ఫ్యాషన్ పెరేడ్‌లో పెద్ద సంచలనమే అయింది. ఒక్క చేతికి మాత్రమే గాజులేసుకుని మెడనిండా పూసల దండలతో కనిపించే ఈ సుందరి కురుల సౌందర్యమూ ఫరవాలేదనిపించింది. ప్రముఖ డిజైనర్ కోల్కి సృష్టించిన ఈ డ్రెస్‌లో ఆ ఫ్యాషన్ కన్నెపిల్ల కసితీరా యువతను ఊగించింది.

మంటారా, లేకపోతే నా ప్రైవేట్ రూమ్‌కొస్తారా?''

''అబ్బే, నాకేం వద్దండీ'' అని సీత లేచి నిలుచుంది. రవి కలుగజేసుకొని ''అదికాదు మేడమ్. మేం ఇద్దరం అలా బైటికి వెళ్ళి వస్తాం'' అన్నాడు.

''మీ ఇంటికా?'' అన్నాను.

''అమ్మబాబోయ్, మా అత్త నన్ను తినేస్తుంది. నేను వెళ్ళను బాబూ'' అని, ''అదికాదు బావా, నేను నీకు నిన్న ఫోనులోనే చెప్పాను కదా, మీ ఇంటికి రానని! ఇప్పుడు మళ్ళీ ఇదేంటి?'' అంది సీత.

''నేను కిందికి వస్తాను మేడమ్'' అన్నాను డాక్టర్ కరుణతో. ''ఐదు నిమిషాలు పడ్తుంది. నేను మొహం కడుక్కోవాలి''. డా. కరుణ 'ఓకే, చెప్పి వెళ్ళిపోయింది. నేను బ్రష్, పేస్టు తీసుకుని తువాలు బుజంమీద వేసుకున్నాను. ''మీ సంగతేంటి? మీరు బైటికెక్కడికో వెళ్ళి తినడం, తిరగడం ఎందుకు? ఇక్కడ హాయిగా కబుర్లు చెప్పుకోవచ్చు. ఇప్పుడు టిఫినూ కాఫీ అన్న మాటేంటి, మధ్యాహ్నం భోజనం కూడా ఇక్కడే మాతోబాటు చెయ్యొచ్చు. మీరిద్దరు నా గెస్టులు. తరువాత; అబ్బాయి, నీపేరేంటన్నావు? 'రవి' కదా... వట్టి రవేనా? రవికుమార్, రవిశాస్త్రి ఇలాంటివేవైనా వున్నాయా? సరే. ఉంటే వున్నాయి. లేకపోతే లేదు; అది వేరే సంగతి. ఇక్కడికి నువ్వు వచ్చినట్లుగానే మీ అమ్మగారూ నాన్నగారూ ఎవరొస్తే వారు ఇక్కడికి రావచ్చును. మీరు చెప్పుకునే ఆపాటి ఈపాటి కబుర్లకి మీ ఇళ్ళకి వెళ్ళడం, లేకపోతే ఏదో లాడ్జిలో రూమ్ తీసుకోవడం – ఇది అంతా దండగ. పదండి కిందకి, టిఫిన్ చేద్దాం''. సీత, రవి – ఒకరి ముఖాలొకరు ఒక్క క్షణంపాటు చూసుకొని, 'యస్, మేడమ్' అన్నట్లుగా తలలూపారు. ముఖం కడుక్కుని నేను వచ్చేసరికి ఇద్దరూ చెరో మంచంమీదనుండి లేచారు.

ఆ సాయంకాలం నాలుగు గంటలకి విశాఖపట్నం నుండి మా ఛైర్మన్ గారు ఫోనులో మాట్లాడారు.

''మేడమ్ రమా, ఇందాక మీరు నిద్రపోతున్నప్పుడు డాక్టర్ కరుణ నాతో ఫోనులో మాట్లాడింది. మిమ్మల్ని ఇంకొకరోజు అక్కడ వుంచేస్తే ఏమైనా ఇబ్బందా – అని అడిగింది. మీరు రెండు మూడు రోజులపాటు వుండటానికి సిద్ధమయ్యే వెళ్ళారు కదా అని – ఆవిడ అడగగానే నేను 'నో ప్రాబ్లమ్' అని చెప్పేశాను. సో, మీరు అవసరమైతే రేపు కూడా అక్కడే వుండి ఎల్లుండి ఉదయం రండి. డాక్టర్ కరుణ కారులో హాయిగా వచ్చెయ్యండి. సీత కూడా మీతో వుంటుంది'' అని వారు అనుకున్నది నాతో చెప్పేసి నేను చెప్పిన మరికొన్ని సంస్థాగతమైన సంగతులు విని ఆ సంభాషణ చాలించారు.

ఫోను సంభాషణ అంతా నా ప్రక్కన కూర్చున్న సీత అవగాహన చేసుకుందని నాకు తెలిసింది. ఎలాగంటే నేను రిసీవర్ పట్టుకున్నంతసేపూ నా ముఖంవైపే చూస్తూ నేను ఫోను పెట్టేయగానే దృష్టి ద్వారంవైపు మరల్చుకుంది.

''ఏంటీ నీకిక్కడ బోరుగా వుందా? ఛైర్మన్ గారేమో ఇవాళ రేపూ మనం ఇక్కడే వుండాలంటున్నారే?'' అన్నాను.

''అబ్బే? అదేం లేదు మేడమ్. కాని మీరు పర్మిషన్ ఇస్తే నేను మా బావా ఈ రాత్రి సినిమాకు వెళ్ళాలని అనుకుంటున్నాము''.

''ఓ, దానికేం. నాకు కూడా ఈరాత్రికి పెద్ద కమిట్‌మెంటు లేదు. నేను కూడా రాగలను. ఎలాగా మీ బావ రాత్రి ఎనిమిది గంటల వరకు డ్యూటీలో వుంటాడు కనుక సెకండ్‌షోకి పోదాం. టిక్కెట్లు ముందుగానే తెప్పిస్తాను. తొమ్మిదింపావుకి పేషెంట్‌కి చిన్న సెడేషన్ ఇద్దామని అనుకుంటున్నాం. అప్పటి నుంచి మనం ఫ్రీ''

పదిహేను నిమిషాలలో నర్సింగ్‌హోమ్ పి.ఆర్.ఓ. సుబ్బరాజు టిక్కెట్లు తెచ్చి ఇచ్చేశాడు. టికెట్స్ చూడగానే సీత ముఖంలో కాంతి కొద్దిగా తగ్గింది. కాని బాగా విచ్చుకున్న నవ్వుతో 'థాంక్స్ మేడమ్' అంది. టిక్కెట్స్ ఆమెకే ఇచ్చి ''జాగ్రత్తపెట్టు' అన్నాను.

సీత ఇంతసేపూ ఏకదృష్టితో మెయిన్ గేట్ వైపు ఎందుకు చూసింది అనే నా జిజ్ఞాసకి సమాధానం లాగా అక్కడ హడావిడిగా లోపలికొస్తూ కనపడ్డాడు రవి. 'నమస్తే మేడమ్' అంటూ లోపలికొచ్చాడు. ''ఏంటి, మీ షిఫ్ట్ రాత్రి ఎనిమిది వరకూనని అన్నారే!'' అని సీత ఇంతసేపూ కూర్చున్న కుర్చీని అతనికోసం కొద్దిగా జరిపాను. రవి కూర్చుంటూ వాళ్ళంతా మెలికలు తిరిగిపోతూ ''సినిమాకి వెళ్ళాలని అనుకుంటున్నాము. సీత మీ పర్మిషన్ తీసుకుంటానంది''.

''టికెట్లు తెచ్చేయలేదు కదా! తొందరపడి!''

''లేదండి. మీరు పర్మిషనిస్తేనే కదా?''

''సినిమాకి వెళ్ళడం వరకూ ఓ.కే. మార్పల్లా ఏంటంటే ఫస్ట్‌షోకి బదులు సెకండ్ షో...''

రవి చాలా కులాసాగా నవ్వాడు.

''సెకండ్ షోకి టికెట్స్ వచ్చేశాయి. కనుక మీరు



## ఈ పిల్లకు హిట్టొస్తుందా?

ఆర్తి చాబ్రియాకు ''ఒకరికి ఒకరు'' సినిమా పెద్దగా ఏమీ ప్రయోజనం చేకూర్చలేదు. అటు ముంబైలోకూడా ఆ పిల్ల పరిస్థితి అలాగే వుంది. మొదటి సినిమా చీదేసింది. రెండో సినిమా ''ఆవారా..పాగల్.. దీవానా'' పరిస్థితీ అంతే. మూడో సినిమాలో గోవిందా హీరోగా వున్నాకూడా గోవిం ద కొట్టేసింది. ఒకరికి ఒకరు తమిళంలోకి కూడా వెళ్లింది. కానీ ఏం లాభం? పోనీ ఈమధ్య వస్తున్న ఫిరంగీ పిల్లల్లా తెలివితేటలున్నాయా అంటే అదీ నాస్తి. దాంతో నిర్మాతలూ కిమిన్నాస్తి. కాస్త దూసుకుపో పిల్లా అంటే హీరోయిన్‌కు గ్లామర్ వుంటే చాలు అంతకుమించి ఇంకేమీ అక్కర్లేదంటుంది. ఇంకేం చెప్పేది? అసలీ పిల్లకు హిట్టొస్తుందా?



## పెళ్లికి ఓకే

ప్రేమదేశం.. నిన్నేపెళ్ళాడుతా వంటి సినిమాలలో గ్లామర్ పాత్రలను పోషించిన అందాల సుందరి టబు ఎట్టకేలకు పెళ్లికి పచ్చజెండా ఊపింది. ఇప్పటికీ పాతికేళ్ళకు అటు ఇటుగానే వయసుంటుందని చెబుతున్న ఈ బాలీవుడ్ నటి... జీవితంలో ఎప్పుడో ఒకసారి పెళ్లి చేసుకోక తప్పదని మాత్రం అనుకుంటోంది. నాకంటే ఎత్తుగా.. బలంగా వుండి... మంచి హెయిర్ స్టైలు, మినిమమ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వాడైతే నాకేమీ అభ్యంతరం లేదని అంటోంది. ఇంకా పెళ్లి చేసుకోకుండా ఇలాగే వుంటే ఏ రెండో పెళ్లి వాడో ఆకర్షిస్తాడేమోనని భయపడే అంటోందని తోటి నటీమణులు బాలీవుడ్‌లో చెప్పుకుంటున్నారుట.

ఇంటికి వెళ్ళి భోజనం చేసి తొమ్మిదికల్లా ఇక్కడికొస్తే చాలు. డాక్టర్ కరుణ గారి కార్లో మనం వెళ్ళొచ్చు. మళ్ళీ రాత్రి పన్నెండు గంటలకి హాలు దగ్గరికి కారు వస్తుంది. మిమ్మల్ని మీ ఇంటిదగ్గర దింపేసి నన్నూ సీతని ఇక్కడి తీసుకుని వచ్చేస్తారు.''

రవి ముఖం పాలిపోయింది. అయినా నవ్వుతూనే ''వండర్‌ఫుల్ మేడమ్! థాంక్యూ ఎగేన్'' అని లేచి నిలుచున్నాడు.

''కూర్చోండి. సీత మేడమీదకి వెళ్ళింది. ఇప్పుడే వచ్చేస్తుంది'' అన్నాను. ''ఫరవాలేదు మేడమ్, నేను తొమ్మిదింటికి వస్తాగా'' అని చకచకా వెళ్ళిపోయాడు. అతను బయలుదేరిన ఐదు నిముషాలకు సీత వచ్చింది.

''మీ బావ సంగతంతా చిత్రంగా వుందే! ఇప్పుడే వచ్చాడు, ఇప్పుడే వెళ్ళిపోయాడు. తొమ్మిదిగంటలకల్లా వస్తానన్నాడు. మనం ముగ్గురం కలిసి సినిమాకి వెళుతున్నాం అని చెప్పగానే ఏదో చాలా నిరుత్సాహపడినట్టున్నాడు. బహుశా సినిమాకి నేను కూడా వచ్చేస్తాననడం అతనికి ఇష్టం లేకపోయిందేమో?''

''అబ్బే, అదేం కాదు మేడమ్. మీరు మా మంచి కోరేవారు కదా. ఎంత మేనమామ కొడుకైనా కొంత హద్దు అవసరమనే కదా, మీ ఉద్దేశం!''

''ఆడపిల్లవి. చిన్నపిల్లవి. నీ మనస్సులో ఇటు బావంటే ఎంత ఆపేక్ష వుందో అటు అతని చొరవ పట్ల అంత జాగ్రత్త కూడా వుండాలని నేను చెప్పకుండానే నీకు తోచింది. ఛైర్మన్‌గారు నీకు ఫోన్‌చేసి నాతో ఇలా కేంపుకు రమ్మన్నందుకు కలిగిన ఉత్సాహంకంటే ఇక్కడ మీ బావతో ఏకాంతాన్ని కోరేటప్పుడు కలిగేది తక్కువ వుండాలని నేను చెప్పకుండానే నువ్వు గ్రహించుకున్నావు. మనం రేపు విశాఖపట్నం వెళతాం. నేను మీ ఇంటికి ఎల్లుండి వస్తాను. మీ అమ్మగారితోనూ మీ నాన్నగారితోనూ మీ ఇద్దరి మనసులలో వున్న ఆపేక్షానురాగాల సంగతి గట్టిగా చెప్తాను. మీ ఇద్దరి పెళ్ళికి ఆటంకాలు రెండు రకాలు. వెంటనే తట్టేది ఒకటి. నీకంటే ఆరు నెలలు చిన్న అని, అతను నీకులాగ పోస్టుగ్రాడ్యుయేషన్ చెయ్యకుండా ఐ.టి.ఐ.తోనూ చిన్నవెల్డర్ ఉద్యోగంతోనూ సరిపెట్టుకున్నాడని.

కాంక్షలేనివాడు వాంఛను చంపుకోవలసి వస్తుంది. తల్లిదండ్రుల నీడన వున్నాడు. అతనివరకు వాళ్ళు బాగానే చూసుకుంటుంటారు. నువ్వంటూ వాళ్ళ ఇంట్లో కోడలుగా ప్రవేశిస్తే ఖర్చు మరింత పెరుగుతుంది. అప్పుడు నువ్వు ఉద్యోగం చెయ్యవలసి వస్తుంది. విశాఖపట్నంలో వున్నన్ని ఉద్యోగావకాశాలు తునిలో వుండవు. కనుక ఇప్పుడు తెచ్చుకుంటున్న జీతం కంటే తక్కువకే ఒప్పుకోవలసి వస్తుంది. 'అంత డిగ్రీకి ఇంత జీతమేనా' అనే అసంతృప్తి వాళ్ళకేకాక నీలో కూడా నాటుకొని జీవితం అనుక్షణం అసంతృప్తితో, భయంతో, బరువైపోతుంది. మీ తల్లిదండ్రులకి నీమీద ఇంతింతనలేని వాత్సల్యం. వాళ్ళు ఈ పెళ్ళికి ఒప్పుకోవలసి వస్తే నీ తమ్ముడిని అతని దారికి వదిలేసి ఉన్నదంతా నీ పేర పెట్టేస్తారు. అలాగని నీపేర పెట్టే డబ్బుకానీ మరో రకం ఆస్తిగాని ఖచ్చితంగా నీ అదుపులోనే వుంటుందని నమ్మలేం''.

* * *

అనుకున్న ప్రకారం నేను వాళ్ల తల్లిదండ్రులకు నచ్చజెప్పాను. మంచిచెడ్డలలో మంచిని మాత్రమే ఎంచి ఈ ఆస్తులూ ఈ ఆర్థిక విభేదాలూ శాశ్వతం కావనీ, చిన్నవాళ్ళు ఒకరి మీద మరొకరు మనస్సులు పారేసుకున్నారనీ, వాళ్ళకి మనవి చేస్తాను.

సీత ఆ మరునాటి నుండి డ్యూటీకి రాలేదు. ఆ తరువాత నెలలో రెండో తారీఖునాడు సీత తమ్ముడు అనంతం మా ఆస్పత్రికి వచ్చి సీతకి రావలసిన సొమ్ము సీతపేర చెక్కు రూపంగా వసూలు చేసుకుని వెళ్ళాడు. వెళుతూ వెళుతూ నా వద్దకు వచ్చి నమస్కారం పెట్టి ''మీ దయవల్ల అక్కకి పెళ్ళి కుదిరిందండి'' అని చెప్పి వెళ్ళాడు.

* * *

నేను ఆ సీట్లో చేరిన నాలుగు నిముషాలకు సీత నావేపు చూసింది. కునికిపాట్లు పడుతూ ఒళ్ళో వున్న పిల్లాణ్ణి పక్కకి తప్పించి, ''డాక్టర్ మేడమ్, మీరేనా? ఎంత ఆశ్చర్యం?'' అంటూ కిందకి వంగి నా కాళ్ళకి దండం పెట్టాలని ప్రయత్నించింది. నేను ఆమెని బలంగా పట్టుకుని లేవదీసి కూర్చోబెట్టాను. సీత చిన్న కొడుకు నిద్దట్లోకి జారాడు.

''ఎక్కడిదాకా?'' అన్నాను పెద్దవాణ్ణి నా పక్కకి తీసుకుని పడుకోబెట్టి.

''విజేవాడ. మీరో?''

''నిడదవోలు. కులాసాగా వున్నావా? నీ కబుర్లేం తెలీలేదు. రవి బాగున్నాడా?''

''బాగానే వున్నాడు. కానీ, అందరూ తిట్టిపోస్తున్నారు?''

''ఎంచేత?''

''కోడలొచ్చినవేళ మంచిది కాదుట. పెళ్ళయి నెల్లాళ్లు తిరక్కుండానే మా అత్త పోయింది. జనానికి అదే కనబడింది గాని ఇలా పెళ్ళి కుదరగానే అలా బావకి రాజమండ్రిలో మంచి ఉద్యోగం దొరికిందనీ, సరోజ చిన్నాన్నగారు చనిపోతూ అదే రాజమండ్రిలో పదిహేను లక్షలు చేసే ఇల్లు ఆ అమ్మాయికి రాసిచ్చేడనీ ఆ తిట్టినవాళ్ళలో ఎవరికీ గుర్తుకి రాలేదు''.

అంటే? సీతని వాళ్ళమ్మా నాన్నా రవికిచ్చి పెళ్ళి చెయ్యలేదా? అంత ఘాటుగా రికమెండ్ చేశానే!

సీతవేపు అలా చూస్తూ వుండిపోయాను.

''మీరేంటనుకుంటున్నారో నాకు తెలుస్తోంది మేడమ్... మీరు మా ఇంటికొచ్చి అంత గట్టిగా సిఫార్సు చేశారు గాని అదంతా మా అమ్మగారి మీద నాన్నగారి మీద బావకి అనుకూలంగా పనిచేసిందండి. ఉన్నదంతా నా పేర పెట్టేసి, బావని ఉద్యోగం మానిపించి ప్రయివేటుగానో రాత్రి కాలేజీలోనో చదివించి నాకు దీటుగా తయారు చేద్దాం అన్నారు. ఐతేనండీ, మీ మాటలు నామీద వ్యతిరేకంగా పనిచేసేయండి. నేను కోరింది కూడా బావ బాగుపడాలనే గాని అతను నా ఔదార్యంతో బాగుపడ్డం కాదు. నాన్నగారిని చిన్నాన్న గారిని ఎమ్మార్వోగా పనిచేస్తున్న మా చిన్నమామయ్యనీ అందర్నీ పిలిపించి నన్ను స్వేచ్ఛగా మాట్లాడమన్నారు. నాకు బావంటే ఇష్టమేగాని అతను గట్టిగా నిలదొక్కుకోవడానికి అయిదేళ్లో పదేళ్లో పడితే అంత కాలం అతను ఆగడు, నేను ఆగలేకపోతానేమో వద్దు' అని చెప్పేశాను. అలా అలా మూడు రోజుల్లో వీళ్ళ నాన్నగారి సంగతి వచ్చింది. ఈయన మొదటేమో నన్ను ఉద్యోగం మానేయొద్దన్నారు. కాని పెద్దపిల్లాడు వీడు కడుపులో పడ్డాక మానిపించేశారు. 'ఇల్లు చూసుకో, పిల్లల్ని తీర్చిదిద్దు, అమ్మనీ నాన్ననీ కనిపెట్టుకునివుండు – అదే పెద్ద ఉద్యోగం' అనేశారు.

''విజయవాడలో స్టేషనరీ కమ్ ఫ్యాన్సీ స్టోర్ పెట్టుకున్నాం. మొగల్రాజపురంలో చిన్న ఇల్లుంది. వీధి వరండాని చిన్న గదిలా చేసి దాంట్లో ఒక జెరాక్స్ మెషినూ ఒక ఎస్‌టిడి ఫోను రన్ చేస్తున్నాను.''

తుని స్టేషన్ వస్తుండగా బ్రిడ్జి దాటుతున్నప్పుడు సీత కొంచెం ఉత్సాహంగా కిటికీకి అతుక్కున్నంత దగ్గరగా చేరింది. ''అదుగో మేడమ్, మా బావ అప్పుడెప్పుడో వున్న ఇల్లు, చూడండి. ముందువేపు జాంచెట్టు, వెనకవేపు కొబ్బరిచెట్టు – అదే, అదే, ఆ ఇల్లే'' అంది.

''మన బండి తున్లో ఆగదు'' అన్నాను స్టేషన్ దాటిపోతుంటే.

''అవును. మన బండి తున్లో ఆగలేదు'' అంది సీత; మనసారా నిండుగా నవ్వుతూ. ★